# చిన్న దేవేరి

బాగుంటి తులసి



ఎలా తెలుస్తుంది? మర్యాద మప్పితను – చెప్పినమాట వినడమే తప్ప ఎందుకూ, ఏమిటీ అని ఎప్పుడన్నా అని ఎరుగునా? ఆడపిల్లకి అంతకన్నా చదువెందుకూ– ఏదో స్కూలుఫైనలు అయిందిగా చాలు. రెండు ముక్కలు చదువుకుంది అని అన్నప్పుడు అది పెదవి విప్పిందా? లేదే! పెద్దాడి చదువు ఇంకా పూర్తి కానే లేదు. దీని తర్వాతవాడు చదువుకి అంది వచ్చేసేడాయిరి– మొగ పిల్లలకి చెప్పించడమే న్యాయమాయిరి– ఆడపిల్లకి అంతంత

డబ్బు పోసి చెప్పించడం మళ్ళీ అంతకి మరింత డబ్బుపోసి ఓ అయ్యచేతిలో పెట్టడం దండగాయిరి! వచ్చేయే అనుకో, రాష్ట్రం అంతటికీ ఫస్టుమార్కులే దానికి వచ్చేయి! ఎవరు కాదనగలరూ? తెలివైందీ! ఎందుకు రావూ?! అయినా మాత్రం మొగ పిల్లాడికి చదువు ముఖ్యంకాని, ఆడదానికి అంత ముఖ్యమా? మొగపిల్లాడిమీద పెట్టిన డబ్బు ఎక్కడికీ పోదు. అది పెట్టుబడే!! ఆడపిల్లమీద డబ్బు పెడితే నీళ్ళ ధారేకదా! అదీ సంగతి! అందుకని దానికి చదువు అక్కర్లేదూ అన్నారు. ఎలా చెపితే అలా వినుకునే పిల్ల! పెళ్ళి చేసి అత్తారింటికి పంపించేస్తాం- ఇంట్లో అందాకా కూర్చో అన్నారు. అలాగే కూర్చుంది! అయితే అక్కడే వచ్చింది చిక్కంతా! ఇదిగో ఈ మాఘంలో పెళ్ళి చేస్తాం అదిగో ఆ మాఘంలో పెళ్ళి చేస్తాం అన్నారు. అలా అనుకుంటూనే మాఘా లెన్నో ఆఘ మేఘాలమీద వచ్చి వెళ్ళిపోయేయి. ఇప్పటికీ మాఘమాసం వస్తూనూ ఉంది. వెళ్తూనూ ఉంది. ఓ అయ్యకి కాళ్ళు కడిగి కన్యాధార పోసే ఘడియ ఏ మాఘంలోనూ రాలేదు!!

సరి, తర్వాత ఏమైందీ? ఉత్తినే కూర్చుంటే ఏం తోస్తుందీ? కాలక్షేపంగా నేనా ఉంటుంది. టైపూ షార్టుహేండూ నేర్చుకో అన్నారు. అపుడన్నా నోరు విప్పి ఏమన్నా మాట్లాడిందా? అబ్బే, అలాగే వెళ్ళి నేర్చుకుంది. తెలివైంది! ఇట్టే చూస్తూ ఉండగానే పరీక్షలూ పాసయి పోయింది. భేషుగ్గా టైపు కొడుతుందని పేరూ తెచ్చుకుంది. ఇది ఇలా కూర్చునే ఉంది! అటు అన్నగారిచదువూ పూర్తైంది- ఉద్యోగమూ అయింది. చూస్తూ ఉండగానే ఓ ఇంటివాడూఅయ్యేడు, పిల్లల్నీఎత్తేడు. అది అలాగే ఉండిపోయిందాయిరి! దాని తర్వాత వాళ్ళు జమా జట్టీల్లా పెరిగిపోయి మా చదువుల సంగతేమిటీ, మా పెళ్ళిళ్ళ సంగతేమిటీ అని వరసాగ్గా నిల్చున్నారా

---

## సాలార్‌జంగ్ మ్యూజియం :

# జపానీ విశేషం



జపాన్ ఎంబ్రాయిడరీ 19వ శతాబ్దం

"ఏవండీ, వారే చిన్నీ ఇలా రండి. ఇక్కడ చూడండి. ఈ సీను ఎంత బావుందో!"

"ఏదీ? ఎక్కడా? ఓహో ఇదా? జలపాతం కదూ- గొప్పగా వుంది."

"అవున్నాన్నా. భలేగా వుంది, కొండమీంచి నీళ్ళు దూకటం.."

"నీళ్ళు పడటం సరే! మరి, అవి పడిన చోటునుంచి బుస్సుమని ఆ నురగ రావటం వుంది చూశారూ? అదీ అసలు విశేషం"

"అవునేవ్. బాగా కనిపెట్టావు. నాగార్జున సాగరు కట్ట మీద నుంచి నీళ్ళు దూకితే యెట్లా పైకి నురగ వస్తుందో అట్లా వుంది. అవునూ, ఇంతకూ మనం ఏ గది చూస్తూ వున్నట్టు?"

"ఇది జపాన్ గది నాన్నా. బైట వ్రాసివుందిగా!"

"బోర్డుల మీద వ్రాసిడిపెతే కూడా చదవకుండా మీరు ఏం చూస్తున్నట్టు మ్యూజియాన్ని. చిన్నీ నయం -అన్నీ శుభ్రంగా చదువుకుంటూ మరీ చూస్తాడు."

"ఆ జలపాతం రెండు ప్రక్కలా చెట్లూ, వాటి ఆకులూ ఎట్లా నిజమైనవిలాగా చూపించారో చూడమ్మా!"

"జపాన్‌వాళ్ళు ఘటికుల్లేరా. ఉన్నది ఉన్నట్టు చూపిస్తారు, అయినా ఇది వాళ్ళ గొప్పతనం కాదు. వాళ్ళ కెమేరాలో....అదే యాషికా—మంచి ఫొటోలు వస్తయ్. బహుశా ఇది యాషికాతోనే తీసి వుండాలి."

"ఫొటో అంటారేంటండీ. ఇది పెయింటింగ్ అయితేనూ.."

"అది కాదమ్మా యిది....చూడూ...."

"నీ ముఖం, పెయింటింగ్ ఎవరన్నా ఇట్లా వేయగలరా? వేసినా ఇన్ని వివరాలు...."

"నాన్నా. అస్సలిది పెయింటింగూ కాదు, ఫొటో కాదు, యిది...."


"మరేంవిటిరా?"

"అక్కడ దానిక్రింద వ్రాసి వుంచేనూ.... 'వాటర్ ఫాల్, జాపనీస్ యెంబ్రాయిడరీ, 19 వ శతాబ్దం' అని...."

—బి. కోటయ్య

యిరి!! అన్నగారిమీదే అంతా పడ్డాదాయిరి! ఇంట్లో గోళ్ళు గిల్లుకుంటూ కూర్చునేకన్నా హైపిస్తుగా జాయినివ్వ, నీకు కాలక్షేపానికి కాలక్షేపం. వేణ్ణీళ్ళకి చన్నీళ్ళూనూ అన్నారు. నిజం చెప్పొద్దూ పాపం మాటలు అప్పుడన్నా నోరువిప్పి ఏమన్నా అన్నాదా?? అబ్బే! అదేమన్నా అంటుందా? అణుకువైన పిల్ల! అదెందుకంటుందీ?

ఉద్యోగంలో చేరనూ చేరింది. జీతం రాళ్ళని ఇంట్లో ఇవ్వనూ ఇచ్చింది. ఇప్పటి వరకూ ఇస్తూనేఉండె. దానికి ఖర్చుఅన్నది



"సంక్రాంతి ముగ్గు"

పంపినవారు : సుహాసిని, రాజమండ్రి

లేనే లేదాయిరి! ఓ సరదానా? ఓ షోకా? అబ్బే! ఏమాటకామాట చెప్పుకోవాలి. దానికలాంటి వేమీ తెలీనే తెలీవు! గొప్ప చెప్పడం కాదు కాని దానిలాంటిది ఈ భూప్రపంచంలో మరొకత్తి కనిపించదు.

పల్లెత్తుమాట ఎప్పుడూ ఎవరినీ అని ఎరుగదు! కన్నెత్తి ఎప్పుడూ ఎవరినీ చూసీ ఎరగదు. పరమ సాత్వికురాలు! దాని బతుకిలా మోడులా అయిపోయిందని ఇంట్లో అందరికీ దుఃఖమే! ఏం చెయ్య లేకపోయేమే అని అందరికీ బాధే!

ఆడయ్యేది మగయ్యేదిమనిషన్నతర్వాత


## రు. 5,000/-లు విలువగల బహుమతులు గెలుపొందండి

సహాయము కొరకు 74 ఎంట్రీ ఫీజు లేదు

మొత్తముగల నమూనా

| | | | |
|---|---|---|---|
| 11 | 26 | 23 | 14 |
| 21 | 16 | 17 | 20 |
| 18 | 19 | 22 | 15 |
| 24 | 13 | 12 | 25 |

బహుమతులు వాచీలు, కెమెరాలు, టేపు రికార్డర్, రికార్డు ప్లేయర్స్, జపాన్ మోడల్ ట్రాన్సిస్టర్. కన్సొలేషన్ బహుమతి: అమెరికన్ డిజైన్ చీరలు అమ్మకం ధరలో. ఇది అమ్మకం అభివృద్ధి పథకం. ప్రమోటర్ల తీర్మానము న్యాయమైనది.

సాదా కాగితముపై పైమాదిరిగా 16 ఖాళీ గడులు తయారు చేయండి. 12 (పన్నెండు) నుండి 27 (ఇరువది ఏడు) వరకుగల అంకెలను నిలువుగా, అడ్డముగా, అయిమూలగా ఎటుకూడినా మొత్తం 78 (డెబ్బది ఎనిమిది) వచ్చునట్లు ఒక అంకెను ఒకసారి మాత్రమే వాడి పూరించండి. బహుమతి గెలుపొందినవారికి పోస్టేజి, ప్యాకింగ్, ఖర్చులు చెల్లించుటకు తెలియపర్చబడును. ఎంట్రీలు హిందీ లేక ఇంగ్లీషులో పంపాలి. ఒక కుటుంబం ఒక ఎంట్రీ మాత్రమే పంపాలి. వివాదాలు ఢిల్లీ కోర్టులో పరిష్కారమునకు లోబడివున్నది. మొట్ట మొదట చేరిన ఎంట్రీకి ప్రత్యేక బహుమతిగా రు. 101/-లు నగదు ఇవ్వబడును.

ఆఖరి క్లోజింగ్ తేదీ : 31-1-77

SWASTIK TEXTILES (WA-31) Post Box No. 9016, Delhi-110032



విదేశాంధ్ర ప్రచురణలు లండన్‌వారి తొలి ప్రచురణ- కళాప్రపూర్ణ పుట్టపర్తి అప్పల స్వామిగారి అభ్యుదయ గేయ కావ్యం

## పులి పంజా

ముఖపత్ర ముద్రణ లండన్

వెల : రు. 15-00లు మాత్రమే-

ప్రత్యేక ప్రతి రచయిత సంతకమూ, కేసెట్ టేపూ కలిపి రు. 192-00.

**Dr. G. Krishna Murty,**
70, Rosslyn Hill, London-nw 3

ప్రతులకుఇండియాలో: యం. శేషాచలం & Co, రాష్ట్రపతిరోడ్, సికింద్రాబాదు-500003. ముక్కామల వెంకటప్పయ్య, ప్రగతిపబ్లిషింగ్ హౌస్ ఏలూరు రోడ్. విజయవాడ-520002. ఎ. రామ మోహనరావు, నవోదయ ప్రచురణలు, ఏలూరు రోడ్, విజయవాడ-520002. గుప్తా బ్రదర్స్ (బుక్స్) మెయిన్ రోడ్. విశాఖపట్నం-530001 బుక్ సెంటర్, మెయిన్ రోడ్, విశాఖపట్నం-1. V.R. గుప్తా, గుప్తా & సన్స్, జగదంబ సెంటర్, విశాఖపట్నం-2.

| జనవరి 31 అక్టోబర్ 31 | ఫిబ్రవరి 28 మార్చి 31 నవంబర్ 30 | ఏప్రిల్ 30 జూలై 31 | మే 31 | జూన్ 30 | ఆగస్టు 31 | సెప్టెంబర్ 30 డిసెంబర్ 31 | 1977 ← ఆంధ్రజ్యోతి సచిత్ర వారపత్రిక → 1978 | | | | | జనవరి 31 అక్టోబర్ 31 | ఫిబ్రవరి 28 మార్చి 31 నవంబర్ 30 | ఏప్రిల్ 30 జూలై 31 | మే 31 | జూన్ 30 | ఆగస్టు 31 | సెప్టెంబర్ 30 డిసెంబర్ 31 |
|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|---|
| శని | మంగ | శుక్ర | ఆది | బుధ | సోమ | గురు | 1 | 8 | 15 | 22 | 29 | ఆది | బుధ | శని | సోమ | గురు | మంగ | శుక్ర |
| ఆది | బుధ | శని | సోమ | గురు | మంగ | శుక్ర | 2 | 9 | 16 | 23 | 30 | సోమ | గురు | ఆది | మంగ | శుక్ర | బుధ | శని |
| సోమ | గురు | ఆది | మంగ | శుక్ర | బుధ | శని | 3 | 10 | 17 | 24 | 31 | మంగ | శుక్ర | సోమ | బుధ | శని | గురు | ఆది |
| మంగ | శుక్ర | సోమ | బుధ | శని | గురు | ఆది | 4 | 11 | 18 | 25 | × | బుధ | శని | మంగ | గురు | ఆది | శుక్ర | సోమ |
| బుధ | శని | మంగ | గురు | ఆది | శుక్ర | సోమ | 5 | 12 | 19 | 26 | × | గురు | ఆది | బుధ | శుక్ర | సోమ | శని | మంగ |
| గురు | ఆది | బుధ | శుక్ర | సోమ | శని | మంగ | 6 | 13 | 20 | 27 | × | శుక్ర | సోమ | గురు | శని | మంగ | ఆది | బుధ |
| శుక్ర | సోమ | గురు | శని | మంగ | ఆది | బుధ | 7 | 14 | 21 | 28 | × | శని | మంగ | శుక్ర | ఆది | బుధ | సోమ | గురు |




ఏదో ఒక ఆసరా ఉండాలి. ఏదో ఒక పట్టుకొమ్మ ఉండాలి. అనుకోడానికి పట్టుకొమ్మన్నది లేకపోతే మనిషి ఒంటరితనాన్ని భరించ లేక పిచ్చెక్కిపోతాడు. వాడి మనస్సుకి చెదలు పట్టేస్తాయి। అదిగో, అదిగందుకే దాన్ని భజనకి వెళ్ళవే అన్నారు. పట్టుకొమ్మ పరమేశ్వర భక్తి అయితే మరేం పరవాలే దనుకున్నారు. బతుకు తేలిగ్గా వెళ్ళిపోతుం దనుకున్నారు. అంతేకాని కథ యిలా తిరుగుతుందని ఎవరన్నా కల్లో నన్నా అనుకున్నారా? అదో నిప్పుకొండ అనీ, అదెప్పుడో అప్పుడు బద్దలవుతుందనీ ఎవరన్నా అనుకున్నారా??

"మీకు నా మీద ఉన్నది ప్రేమా? వల్ల కాడా? ముందు చెప్పండిరా! తర్వాత ఆ మనిషికి నా మీద ప్రేమే ఉందో, వల్లకాడో ఉందో నే చెప్తానూ" అంటూ అది లేచేసరికి అంతా నోళ్ళు తెరుచుకుని అట్టే ఉండిపోయేరు. దీనికి మాట్లాడ్డం వచ్చా అన్నట్టు ఉండేదాయిరి! చ్రరుమని ఇంతెత్తుకు లేచి ఇలా కరిచేటట్లు మాట్లాడుతుం దని ఏం ఎరుగుదురూ?

"డబ్బుకోసం కాదురా మీరు నన్ను ఉద్యోగంలో పెట్టిందీ!! నా మీద అభిమానమా? నా డబ్బు మీద అభిమానమా? ముందు చెప్పి ఏడవండి. ఆ తరవాత ఆ మనిషికి నా మీద అభిమానమే ఉందో ఆపేక్షో ఉందో నే చెప్తాను।" అని సివంగిలా అయస్తూ మీద మీదకి వచ్చింది! అంతా నోటమాటరాక నిలబడిపోయేరు.

"నా మీద ప్రేమేఉండి ఏడిస్తే స్కూలు ఫైనలు మొత్తం రాష్ట్రానికే ఫస్టు తెచ్చుకుని పాసయ్యేనే - కాలేజీ చదువులు ఎందుకు చెప్పించలేదూ? ఇంట్లో ఎందుకు కూర్చోపెట్టేరూ? ఏం మాట్లాడరేం?" అని సవాలు చేసింది!

"ఇంట్లో కూర్చోపెట్టి ఇంక చేతకాక సైపుకెందుకు పంపేరూ? కాలక్షేపానికా. ఉద్యోగానికెందుకు పంపేరూ? నాకు బతుకంతా తిండి పెట్టి పోషిద్దామనుకున్నారా? ఒక్కత్తిని అంత డబ్బు ఏం చేసుకుంటానని పాపం మీరు నా డబ్బుని ఖర్చు పెడ్తున్నారు? అవునా? అంతేనా?

"నా బతుకూ భవిష్యత్తూ ఏమవుతుం దని కాదురా మీ ఏడుపు। నాకు తెలీదనుకోకండి। ఇహ నాదగ్గర్నుంచి నాడబ్బులో ఓ పైసా అన్నా మీకు దొరకదనీ మీ బాధ! పైకి బుడి బుడి ఏడుపులు ఏడిస్తే సరిపోతుందనుకుంటున్నారు.

"ఎవరిదిరా స్వార్ధం? నీదికాదూ?!ముందు నువ్వు చెప్పరా తర్వాత! ఆయనకి నా డబ్బే కావాలో, నేనే కావాలో మా ఇద్దరికీ మధ్య స్వార్ధమే ఉందో పరార్ధమే ఉందో నే చెబుతానూ!" అని వరసబెట్టి అది అడుగుతూ ఉంటే చూస్తూ నిల్చున్నారే కాని ఒక్కరూ నోరు విప్పి జవాబు చెప్పలేక పోయేరు.

ఐహికం ఎలాగూ లేదు. ఆముష్మికంలో పడు! భజనకి వెళ్ళు! దేవుణ్ని నమ్ముకో! బాబాని తలుచుకో! నీకెలాంటి చిక్కులూ ఉండవు! నీమనస్సు స్ఫటికంలా స్వచ్ఛంగా ఉంటుంది. సాధన చెయ్యి! సాధన నీకు అవసరం అన్నారు. అవునా? అదో మత్తు! ఆ మత్తులో ఆ నిషాలో పడిపోతే మరి ధోకా లేదు. బతుకు వెళ్ళిపోతుందనుకున్నారు! గమ్మత్తు! ఇన్నాళ్ళూ నా కళ్ళు మూసుకునే ఉన్నాయి. ఆముష్మికం అనే సరికి ఐహికం అంటే ఏమిటో తెలిసి వచ్చింది! మీ బాబా భజనే తోవ చూపెట్టింది! ఐహికమూ తెలిసింది! ఆముష్మికమూ తెలిసింది! మీ బాబానే తోవ చూపెట్టేడు! ఐహికానికీ, ఆముష్మికానికీ

నిచ్చెనలు వెయ్యడం ఎలాగో తెలిసి పోయింది !!

ఇప్పుడు మీ అందరికీ "నీ నామ రూపములకు" అని నే మంగళం పాడుతూ ఉంటే అయ్యో పాపం కష్టంగా ఉందా ?? !!

ఆడదాన్నయి ఉండీ మరో ఆడదాని బ్రతుకులో చిచ్చు పెడుతున్నానా। ఆహాఁ। ఆడవాళ్ళ మీద ఎంత జాలిరా నా తండ్రీ!! ఆవిడకోసమా నీ బాధ?। ఇప్పుడు నీ బాధంతా నా కోసం కూడా కాదు, పాపం ఆవిడ కోసమా?? నిజం చెప్పు। నీ బాధే మిటో!! నా డబ్బు పోతుందనేనా?? నువ్వు నోటంటా చెప్పకపోయినా నీ కడుపులో సంగతి నాకు తెలీదనుకోకు।

ఆవిడ బతుకులో చిచ్చే పెడుతున్నానో, పువ్వులతోనే నింపుతున్నానో ఆ సంగతి ఆవిడకీ, నాకూ సంబంధించింది రా। ఆవిడ పడే బాధేమిటో ఆవిడ పడుతుంది. మీ కెందుకు నాయనా ఆ కష్టం?!

తోడబుట్టిన దానిమీద మీకున్న కని కారం నాకు తెలీనిదా? పరాయి ఆడదాని మీద పాపం ఎంత జాలీ!!

ఆవిడొక్క-ముక్క-కాని అన్నదీ అంటే, ఆయన ఉద్యోగం ఊడిపోతుందా? ఇద్దరు పెళ్ళాలు చట్టరీత్యా ఉండకూడదా?? నా బతుకు బుగ్గయిపోతుందా? ఆవిడ నా బతుకుని బుగ్గిచేస్తుందా? ఆ సంగతి నాకూ ఆవిడకే సంబంధించిందిరా। నా బతుకు బండలే అవుతుందో బాగే పడుతుందో మేమిద్దరం చూసుకోగలం।

సవితికీ దాని పిల్లలకీ ఊడిగం చేస్తూ నీచపు బతుకు బతికి ఆఖరికి కొరగాని చావు ఛస్తానా?? తోడ బుట్టిన వాళ్ళకీ – వాళ్ళ పిల్లలకీ ఊడిగంచేసి చస్తే సర్వోత్త మమూ-సొంతంగా ఎంచుకుని నెత్తిమీద పెట్టుకున్న సవితికీ. ఎంచుకున్న మొగాడి పిల్లలకీ ఊడిగం చేస్తే హేయమూనా??"

దాని మాటలు వింటూ ఏ తర్కానికీ లొంగని దాని మాటలకి జవాబు చెప్పలేక అంతా వెర్రి మొహాలు వేసుకుని నిల్చు న్నారు।

"ఆయన దగ్గరనే పడి ఉన్నా లోకం ఊరుకోదా? చట్టము ఊరుకోదా? వినండి బాగా వినండి। ఆవిడ నా అప్పగారు। ఆ పిల్లలు నే నెన్నుకున్న మహారాజు పిల్లలు। ఆమె పట్టపు రాణి! నేను చిన్న దేవేరిని। మీరూ, మీ చట్టాలూ ఊరుకోక పోతే ఉరిపెట్టుకోండి। గింజుకు ఛావండి। ఛేషుగ్గా ఛావండి। కాని ఈ సంగతి మాత్రం మర్చిపోకండి। నేను, నేను చిన్న దేవేరిని- నేను చిన్న దేవేరిని!!" అని అది గట్టిగా అరుస్తూ చెప్పేసరికి అందరూ మొహాలు దించుకున్నారు. ★


మీ కుర్రవాని చదువు మీకొక సమస్యగా నున్నదా!
వెంటనే మా విద్యా సంస్థలో చేర్చి నిశ్చింతగా నుండండి!!

## సైనిక స్కూలు: కోరుకొండ

ఫిబ్రవరి, 1977 ప్రవేశ పరీక్షలకు మీ కుర్రవాని వయస్సు 2, జులై 1977 నాటికి 10 సం-11 సం॥ మధ్య నున్నదా। (అనగా పుట్టిన తారీఖు 2-7-1966 పైన 1-7-1977 లోపు.

## ఋషీ వాలీ; హైద్రాబాద్ పబ్లిక్ స్కూల్సు

స్కాలర్ షిప్ పరీక్షలకు మీ అమ్మాయి లేక అబ్బాయి వయస్సు 1, అక్టోబరు-1977 నాటికి 11 సం॥-12 సం॥ మధ్యగా నున్నదా।

## డెహరాడన్ మిలటరీ కాలేజీ

మీ కుర్రవాని వయస్సు 1, జులై-1977 నాటికి 11 సం॥-12 సం॥ మధ్య నున్నదా।

పై పరీక్షలలో 14 సం॥లుగా అత్యంతద్భుత ఫలితాలు సాధిస్తున్న, ప్ర ప్రథమముగా స్థాపించబడిన మా శిక్షణా సంస్థలో వెంటనే చేర్పండి.

స్థాపితము : 1962. ఫోను : 22084.

# శ్రీ విద్యా విహార్
## (ఆదర్శ గురుకుల విద్యాసంస్థ)

పట్టణ వాతావరణమునకు దూరముగా ప్రశాంత వాతావరణములో నిర్మించబడినది. బాల బాలికలకు ఇంటిని మరపించు చక్కని హాస్టలు వసతి.
(5 సం॥ల పైన వయస్సు గలవారు మాత్రమే చేర్చుకొనబడుదురు.)

చక్కని గ్రంథాలయము, విశాలమయిన ఆటస్థలము

లలితానంద నగర్, రింగు రోడ్,
నవభారత్ గెస్ట్‌హౌస్ దగ్గర, గుంటూరు-6.

ప్రిన్సిపాల్ : యం. వి. పూర్ణచంద్రరావు, B. A. B. T.,

శిక్షణ తరగతులు : నేషనల్ డిఫెన్సు అకాడమీ; ఆర్మీ, నేవీ, ఎయిర్‌ఫోర్సు పరీక్షలు.

తాడికొండ, సర్వేల్లి, హిందూపూర్, రాష్ట్రి రెసిడెన్షియల్ స్కూల్సు పరీక్షలు.

ఇంకనూ నర్సరీ నుండి మెట్రిక్ వరకు

శ్రీ విద్యా విహార్‌కు బస్సుస్టాండ్ నుండి, రైల్వే స్టేషన్ నుండి చేర్చు సిటీ బస్సులు : నెం. 9, 10, 14, 15, 16, 25, 26, 22.